GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

## గీతం 'వర్సిటి ఎమ్‌బిబిఎస్ అడ్మిషన్లు

గీతం విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాలలో 2017-18 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరం ఎమ్‌బిబిఎస్ అడ్మిషన్లు జాతీయ స్థాయిలో డైరక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డిజిహెచ్‌ఎస్) నిర్ణయించిన కౌన్సిలింగ్ తేదీల ప్రకారం జరగనున్నాయని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు తెలిపారు. జిమ్‌సర్ వైద్య కళాశాలలో ఎమ్‌బిబిఎస్ కోర్సులో ప్రవేశం పొందగోరే విద్యార్థులు తమ వివరాలను www.mcc.nic.in వెబ్‌సైట్ ద్వారా లాగిన్ అయి అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కౌన్సెలింగ్ విభాగంలో డీమ్డ్ యూనివర్శిటీల కేటగిరి లో గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (కళాశాల కోడ్ - ఎపి01) ను ఎంపిక చేసుకోవలసి ఉంటుందని సూచించారు. విద్యార్థులు కళాశాల ఎంపిక తదితర వివరాలను ఆన్‌లైన్ ద్వారా రిజిష్టర్ చేసుకోవడానికి జులై 11వ తేది వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఎమ్‌బిబిఎస్ ప్రవేశాలు జాతీయ స్థాయిలో డిజిహెచ్‌ఎస్ నియమ నిబంధనలకు లోబడి జరుగుతాయన్నారు. మరింత సమాచారం కోసం గీతం విశ్వవిద్యాలయం http://gimsr.gitam.edu వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు.

**తేది: 06-07-2017,**
**విశాఖపట్నం.**

**ఎస్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**